



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 30 డిసెంబర్ 2025 - పేజీలు 10





## ముటుకూరు ప్రాథమిక ఆసుపత్రిలో

# మౌలిక వసతుల లోపం

**దుర్గి, మేజర్ న్యూస్:** దుర్గి మండలం ముటుకూరు గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో స్వీపర్ లేకపోవడంతో శుభ్రత లోపించిన పరిస్థితి నెలకొంది. ఆసుపత్రి ఆవరణలో చెత్తాచెదారం పేరుకుపోయి రోగులు, సందర్శకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తప్పని పరిస్థితుల్లో ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు స్వయంగా శుభ్రత పనులు చేయాల్సి వస్తుండటం గమనార్హం.స్థానిక నేతల సహకారంతో కొంతమేర తాత్కాలిక ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసినప్పటికీ, ఇది శాశ్వత పరిష్కారం కాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే స్వీపర్ పోస్టుకు నోటిఫికేషన్ జారీ చేసి శాశ్వత నియామకం చేపట్టాలని వారు కోరుతున్నారు.ఇదే సమయంలో ఆసుపత్రిలో మోటార్ బోరు లేకపోవడంతో త్రాగునీటి అవసరాలు, ఇతర వైద్య అవసరాలకు నీటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం గ్రామానికి చెందిన కొంతమంది రైతుల సహకారంతో వేసిన వాటర్ లైన్‌పై ఆధారపడుతున్నప్పటికీ, అది కూడా తాత్కాలికమేనని స్థానికులు తెలిపారు.కావున ఆసుపత్రికి ప్రత్యేకంగా మోటార్ బోరు ఏర్పాటు

మిగతా 2 లో..

## రెవిన్యూ సమస్యల వేగవంత పరిష్కారం కోసం

# రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ

**జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా**



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో రెవిన్యూ సమస్యలు వేగవంతంగా పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ లను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పీజిఆర్ఎస్ లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొని అర్జీలను స్వీకరించారు. తెనాలి, గుంటూరు రెవిన్యూ డివిజన్ సంబంధించి తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ, ఆర్డీవో శ్రీనివాసులు 18 మంది మండలాల తహసిల్దార్లు , రెవెన్యూ ఉద్యోగులు మండలానికి సంబంధించి పూర్తి రెవిన్యూ రికార్డులతో రెవిన్యూ క్లినిక్ లకు హాజరయ్యారు. రెవిన్యూ అంశాలకు సంబంధించి అడంగల్ లో విస్తీర్ణాల సవరణలు, మార్పులు, చేర్పులు, భూ స్వభావ మార్పులు, 22ఎ నుంచి తొలగింపులు, హద్దురాళ్ల ఏర్పాటు, మ్యూటేష న్లకు సంబంధించి మొత్తం 40 అర్జీలను ప్రజలు అందించారు. రెవెన్యూ సేవలకు సంబంధించిన అన్ని అర్జీలను దరఖాస్తుదారులతో

మిగతా 2 లో..

## 75 శాతం రాయుతీతో ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లలో బిసిలకి ప్లాట్లు ఇవ్వాలి

**ఏపీ బీసీ ఇంట్రెప్రెనేర్స్ ఫోరమ్ నాయకులు ఎస్‌రామరాజు**

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లలో బిసిలకి ప్లాట్లు కొనుగోలు లో 75 శాతం రాయుతీ ఇవ్వాలని కోరుతూ సోమవారం సచివాలయం లో పరిశ్రమల శాఖ సెక్రటరీ ఎన్ యువరాజ్ కి ఏపీ బీసీ ఇంట్రెప్రెనేర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఇండస్ట్రియల్ పార్కులు ఎం ఎస్ ఎం ఈ పార్కులను ఏర్పాటు చేయాలనే రాష్ట

మిగతా 2 లో..

## సింహాచలం శ్రీ వరహా నరసింహ స్వామి దేవస్థానం భూములను

# అన్యక్రాంతం చేయొద్దు

**- డాక్టర్ చెట్టి నిరంజన్ రావు, గోపీకృష్ణ**



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : విశాఖపట్నం జిల్లా సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి సంబంధించి విశాఖపట్నం రూరల్ మండలం సర్వే నెంబర్ 275, మధురవాడ గ్రామం సర్వే నెంబర్ 420, 424 లకు సంబంధించి మొత్తం 256.47 ఎకరాల ఆలయ భూములను ఎ.పి.ఐ.ఐ.సి వారికి అప్పగించటానికి రంగం సిద్ధమయింది. అయితే దీనికి ప్రత్యాన్మయంగా విశాఖపట్నం జిల్లా, వేములవాడ మండలం, గొల్లలపాలెం సర్వే నెంబరు

మిగతా 2 లో..

# పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరవ్వాలి

# ప్రతి అర్జీ నిర్దేశిత గడువులోనే పరిష్కరమవ్వాలి




**- నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర,నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను విభాగాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువు మేరకు పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తెస్తే త్వరగా పరిష్కారమవు తాయనే ఆశతో వస్తారని, అందుకు తగిన

మిగతా 2 లో..

# సినిమాటోగ్రఫీ మంత్రితో మా-ఏపి చర్చలు

**తెనాలి, మేజర్ న్యూస్:** రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తో జనవరి 11 న తెనాలిలో ప్రతిష్టాత్మకంగా మా- ఏపి నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ వేడుకల ఏర్పాట్లుపై సచివాలయంలో సోమవారం చర్చలు జరిపినట్లుగా మా - ఏపి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా చెప్పారు. రూరల్ మండలం పెదరావూరులోని ఫిలిం స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఇప్పటికే 150 పైగా ఎంట్రీలు పోటీలకు వచ్చాయని ఆయన తెలిపారు. ఎంట్రీలకు గడువు డిశంబర్ 31 వరకు సమయం ఉన్న నేపద్యంలో ఎంట్రీల సంఖ్య మరింతగా పెరుగుతుందన్నారు.ఈ పోటీలు కేవలశీ ఆంధ్ర ప్రదేశ్ లో నివాసం ఉంటున్న యువటాలెంట్స్ కి మాత్రమే కావడం వలన

మిగతా 2 లో..

## రెవిన్యూ సమస్యల వేగవంత పరిష్కారం కోసం

# రెవెన్యూ క్లినిక్‌ల నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

రెవిన్యూ. ఇబ్బంది ఆన్లైన్లో వెంటనే నమోదు చేయించారు. సుమోటో కలెక్షన్స్ , అడంగల్ విస్తీర్ణాల మార్పులు, చేర్పులకు సంబంధించి మండల స్థాయిలో ఫారం 8 నోటీసులు సిద్ధం చేసి అందించారు. సర్వే కి సంబంధించిన వాటికి నోటీసులు సిద్ధం చేసి సర్వే చేసే తేదీని దరఖాస్తుదారులకు అందించారు. 22 ఏ లిస్టులో తొలగింపు, భూ స్వభావం మార్పుకు సంబంధించిన అర్జీలను మండల స్థాయిలో పూర్తిగా వెరిఫికేషన్ చేసి రెవెన్యూ డివిజన్ స్థాయిలో వెరిఫికేషన్ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ప్రతిపాదనలు అందించేందుకు నిర్దేశిత కాల పరిమితిని దరఖాస్తుదారులకు తెలియజేశారు. గౌరవ కోర్టు పరిధిలో ఉన్నవి, సివిల్ వివాదాలకు సంబంధించినవి, పాలసీ నిర్ణయాలకు సంబంధించినవి వాస్తవ పరిస్థితులను అర్జీదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఎండార్స్మెంట్లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రెవిన్యూ క్లినిక్ లో అందించిన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సక్రమంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కార ప్రక్రియను రెవిన్యూ డివిజన్ అధికారులు తెనాలి సబ్ కలెక్టర్, గుంటూరు ఆర్డీవో నిరంతరం పర్యవేక్షిస్తూ తహసిల్దారులకు అవసరమైన సూచనలు అందించాలన్నారు.పి జి ఆర్ ఎస్ కు 348 అర్జీలు... సోమవారం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి..ఆర్.ఎస్) లో ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై 348 అర్జీలు అందించారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు ప్రజల నుంచి అర్జీల స్వీకరించారు.



దరఖాస్తుదారులు సంతృప్తి పెంచేలా అర్జీలను నిర్దేశిత కాల పరిమితిలో సక్రమంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఓ శేషశ్రీ, జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర బాబు, వ్యవసాయ శాఖ జెడిఎ పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, డ్వామా పిడి శంకర్, ఆర్టీఓ శ్రీహరి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, విభిన్న ప్రతిభావంతుల ఏడి దుర్గాబాయి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరవ్వాలి ప్రతి అర్జీ నిర్దేశిత గడువులోనే పరిష్కరమవ్వాలి

మొదటి పేజీ తరువాయి

విధంగా సత్వర పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు.కమిషనర్ తొలుత దయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 12 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. దయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి గత వారం అందిన ఫిర్యాదులు పరిష్కార నివేదికతో అధికారులు హాజరుకవాలన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం




తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 31 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 7, ఇంజినీరింగ్ విభాగం 11, రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 4, ఉపా సెల్ విభాగం 1, పరిపాలన విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## 75 శాతం రాయితీతో ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లలో బిసిలకి ప్లాట్లు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ ముందడుగును స్వాగతిస్తున్నా మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్కులలో బిసి (బ్యాక్‌వర్డ్ క్లాసెస్) వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు, ఇప్పటికే ఉన్న కొనుగోలు సబ్సిడీకి సంబంధించిన జీవోను అమలు చేయవలసిందిగా కోరుతున్నాము అన్నారు. 20142019 కాలంలో, అన్ని ఇండస్ట్రియల్ పార్కులలో బిసిలకు 50 శాతం కొనుగోలు సబ్సిడీ అందించబడింది. అయితే 20192024 మధ్యకాలంలో బిసి పారిశ్రామికవేత్తలకు ఈ సబ్సిడీ నిలిపివేయ బడింది. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఇండస్ట్రియల్ పార్కులలో ప్లాట్లు కొనుగోలు చేసిన ఎస్సీ/ఎస్టీ వర్గాలకు కొనుగోలు సబ్సిడీని 50 శాతం నుండి 75 శాతం వరకు పెంచుతూ ఒక జీవోను జారీ చేసిందని అది అభినందనీయం అని అన్నారు.కానీ బిసి లకు ఇప్పటికే ఉన్న 50 శాతం కొనుగోలు సబ్సిడీ కూడా ప్రస్తుతం అమలు కావడం లేదని. అందువల్ల, ఇండస్ట్రియల్ పార్కులు / ఎం ఎస్ ఎం ఈ పార్కులలో ప్లాట్లు కొనుగోలు చేసే బ్యాక్‌వర్డ్ క్లాసులకు కూడా ఎస్సీ/ఎస్టీ



వర్గాలకు సమానంగా 75 శాతం కొనుగోలు సబ్సిడీని అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని యువరాజ్ ని కోరారు. యువరాజ్ స్పందిస్తూ నా పరిధిలో ఉన్నంత వరకు ప్రభుత్వ పెద్ద ల ద్రుష్టి కి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. పరిశ్రమల శాఖ కార్యదర్శి ని కలిసిన వారిలో అసోసియేషన్ నాయకులు ఎస్ రామరాజు, ఎం కోటేశ్వరరావు, ఆర్ శ్రీనివాసరావు, చిరంజీవి రాజు తదితరులు పాల్గొన్నారు

## ముటుకూరు ప్రాథమిక ఆసుపత్రిలో

# మౌలిక వసతుల లోపం

మొదటి పేజీ తరువాయి

చేసి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అలాగే శుభ్రత కోసం స్వీపర్ నియామకం చేపట్టాలని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ముటుకూరు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించే ఈ ఆసుపత్రిలో మౌలిక వసతులు మెరుగుపడితేనే మెరుగైన సేవలు అందుతాయని వారు అభిప్రాయపడుతున్నారు.

## సింహాచలం శ్రీ వరహా నరసింహ స్వామి దేవస్థానం భూములను అన్యక్రాంతం చేయొద్దు

మొదటి పేజీ తరువాయి

35 నందు 271 ఎకరాలు, గాజువాక గ్రామంలో ఆర్.ఎస్. నెంబర్ 86 లో 40 ఎకరాలు, ఈ నాలుగు గ్రామాల్లో దేవాలయానికి ఎలాంటి లబ్ధిచేకూర్చని మొత్తం 370 ఎకరాల 90 సెంట్స్ భూమిని ఆలయానికి బదలీ చేయుటకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు విశ్వశనీయ వర్గాలద్వారా తెలుస్తుంది. ధార్మిక దృష్టితో మన పూర్వీకులు భగవదర్పితం చేసిన ఈనాము భూములను అన్యాక్రాంతం చేయటం చట్ట సమ్మతము కాకపోవుటయే కాక అన్యాయము, అక్రమం కూడా అవుతుంది. ఇపాటికే 1987 ఎండోమెంట్ చట్టము అమలులో చిత్తశుద్ధి లోపించటం వలన సింహాచల దేవస్థానానికి చెంది అన్యాక్రాంతం చేయబడిన దాదాపు 1000 ఎకరాలలో వాణిజ్య సముదాయాలు, గృహాలు అన్య మత ప్రార్ధనా మందిరాలైన మసీదులు నిర్మించ బడినాయి. నేటికి ఈ అన్యాక్రాంత దేవాలయ భూములు దేవస్థానానికి పునరుద్ధరించబడక పోగా దేవస్థానానికి చెందిన మిగులు భూములను కూడా అక్రమంగా ఇతరులకు బదిచేయటానికి ప్రభుత్వం ప్రయత్నించటం ఎండోమెంట్ చట్టం 1987 కు విరుద్ధమే కాక హైకోర్టు మరియు సుప్రీం కోర్టు తీర్పులను ఉల్లంఘించటమే అవుతుంది. హిందూ దేవాలయ భూములను కాపాడటం లో ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న ఇట్టి అలసత్వము, నిర్లక్ష్యము హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ప్రభుత్వం తలపెట్టిన ఈ భూ మార్పిడి, అన్యాక్రాంతం చేసే ఆలోచనలను తక్షణమే విరమించి హిందువుల మనోభావాలను గౌరవించవల సిందిగా విశ్వహిందూ పరిషత్ కోరుతుంది. ఇదే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళే నిమిత్తం గుంటూరు జిల్లా కలెక్టర్ కి, డిప్యూటి కమీషనర్ ఎండోమెంట్స్ వారికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి విన్నవించుకుంటూ డాక్టర్ చెట్టి నిరంజన్ రావు, గోపీకృష్ణ, కె.వి, చలపతిరావు, మల్లేశ్వరరావు, పురోహితుడు అనిల్ తదితరులు కలెక్టరును కలసి వినతి పత్రం అందచేసినట్లు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు



## సినిమాటోగ్రఫీ మంత్రితో

# మా-ఏపి చర్చలు

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి ఎంట్రీలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల ఎంట్రీలు పోటీలకు అనర్హతగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. విజేతలకు నగదు బహుమతులుగా చెక్కులు కాకుండా డైరెక్ట్ గా డబ్బు అందిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జనవరి 1 నుండి జ్యూరి సభ్యుల ప్రాథమిక పరిశీలన ప్రారంభం అవుతుందని జనవరి 11 న బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని దిలీప్ రాజా చెప్పారు. సినిమాటోగ్రఫీ మంత్రి ని కలిసినవారిలోసహాయ దర్శకులు గాజులపల్లి రాముడు, నరేష్ దోనే, దానబోయిన అర్జునరావు ఉన్నారు.

## రెడ్డిగూడెంలో పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ ఇబ్బంది పడుతున్న ప్రజలు

**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో డ్రైనేజ్ కాలువలు పొంగిపొర్లుతూ దుర్గం దాన్ని వెదజల్లుతుంది, కాలువలో పూడిక పెరగడంతో దోమలు ఎక్కువగా ఉండటం, ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు తెలిపారు, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలువల పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## పత్తి పంటలో గులాబి రంగు పురుగు బెడదవోతో రైతుకు తీవ్ర నష్టం

**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండలంలో ఈ సంవత్సరం పత్తి పంట వేసిన రైతులకు గులాబీ రంగు పురుగు బెడద ఎక్కువగా తగలడంతో రైతులు తీవ్రంగా నష్టపోయినట్టు రైతులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు, అదేవిధంగా అకాల వర్షాలకు ఈ సంవత్సరం దిగుబడి ఎక్కువగా రాలేదని, ఈ గులాబీ రంగు పురుగు వల్ల కాయలు మొత్తం కుళ్ళిపోవడంతో రైతులందరూ తీవ్రంగా నష్టపోయినట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఉన్నతాధికారులు స్పందించి రైతుకు మేలు జరిగేటట్లు చూడాలని కోరుచున్నారు.

## అకాల వర్షాలకు వరి పొలాలకి ఎండు తెగులు బెడద

**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండలంలో అకాల వర్షాలకు వరి చేలల్లో ఎండు తెగులు ఆశించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అరుకాలం పండించిన పంట ఒక్కసారిగా వర్షానికి దెబ్బతినడంతో లబోదిబోమంటున్న రైతన్న, ఎండు తెగులుకు సాఫ్ట్ మరియు ట్రైకో సల్ఫేట్, ఫొటోస్ వేయాలని సూచించడంతో, రైతులు అధిక పెట్టుబడి పెట్టడంతో దిగుబడి వస్తుందో రాదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ




**వినుకొండ మేనేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్ వద్ద గల వాసవి కళ్యాణ మండపంలో శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ, ఆలయ జీర్ణోద్ధరణ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేసి, రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని భక్తులకు అన్ని సౌకర్యాలు కలిగిన గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఆలయ జీర్ణోద్ధరణ పనులకు తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.నూతన కమిటీ సభ్యులను జీవీ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు ఆలయ అర్చకులు, నాయకులు, పాల్గొన్నారు.

## సహకార సంస్థల అభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి





**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గుంటూరు మిర్చి యార్డు చైర్మన్‌గా నూతనంగా నియమితులైన కుర్రా అప్పారావు సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కుర్రా అప్పారావుని ఎమ్మెల్యే, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మిర్చి రైతుల ప్రయోజనాలను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని, రైతులకు మేలు చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటూ, మిర్చి యార్డు అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. రైతుల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగాలని, ప్రభుత్వం చేపడుతున్న రైతు అనుకూల కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. సహకార సంస్థలు, వ్యవసాయ మార్కెట్ యార్డుల అభివృద్ధి ద్వారా ప్రజలకు, రైతులకు మరింత మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.అదే విధంగా గుంటూరు కల్వల్లి కో-ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ (సూపర్ బజార్) నూతనంగా పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా బాధ్యతలు స్వీకరించిన పోనగంటి భారతిదేవి, ఉప్పతల్ల సాంబశివరావు,చింతకాయల వెంకట సాయి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన సభ్యులకు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కల్వల్లి సూపర్ బజార్ మరింత ప్రజాభిముఖంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.సహకార సంస్థల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

# వివిఐటియూలో ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు



**పెదకాకాని మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చరిత్రపై పరిశోధనలు ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేయబడ్డ ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 48వ వార్షిక సమావేశాలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్శిటీ నందు జనవరి 3,4 తారీఖులలో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డా॥ మొవ్వా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమావేశాలకు సంబంధించిన ప్రచార ప్రతులను వివిఐటి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్, వైస్ ఛాన్సలర్ ప్రొ॥ కొడాలి రాంబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా మొవ్వా శ్రీనివాసరెడి మాట్లాడుతూ వైజ్ఞానిక పద్ధతులలో చరిత్ర అధ్యయనాన్ని ప్రోత్సహించడం, ఆంధ్రప్రదేశ్ లో చరిత్ర పరిశోధనల ప్రగతిని మూల్యాంకన చేయడం ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు, భాషా సేవకులు డా॥ మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాలకు దేశవ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతారనీ, ఆధునిక చరిత్ర, సాంకేతికత, సామాజిక అంశాలపై పరిశోధనా పత్రాల సమర్పణ మరియు చర్చలు నిర్వహించబడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాలకసభ్యురాలు వాసిరెడ్డి ప్రత్యూష, రిజిస్ట్రార్ డా॥ వై. మల్లికార్జున రెడ్డి, అచార్య నాగార్జున విశ్వవిద్యాలయ హిస్టరీ ప్రొఫెసర్ ఎస్. మురళీ మోహన్, డీన్ ఆఫ్ అకడమిక్స్ డా॥ కె.గిరిబాబు, వివిఐటియూ పబ్లికేషన్ డివిజన్ సంధానకర్త మోదుగుల రవికృష్ణ హాజరయ్యారు.

# బాధితునికి నిత్యావసర సరుకులు అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:**గత రెండున్నరేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన ఓ బాధితునికి మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దోకిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేయూతనందించారు.చేతులెత్తి మొక్కుతున్నా.. చేయూతనివ్వరూ..!శీర్షికన ఈనెల 19వ తేదీన నేటి దినపత్రిక సూర్య జిల్లా టాబ్లాయిడ్ లో కథనం ప్రచురితమైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దోకిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మిత్ర బృందం సోమవారం మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కాజ లోని బాధితుడు మోదుగుల వెంకట్రావు నివాసానికి చేరుకొని పరామర్శించి నిత్యావసర సరుకులతో పాటు రూ. 6వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దోకిపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ... బాధితుడు వెంకట్రావు గత రెండున్నర సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం కావడం ఎంతో బాధాకరమన్నారు. బాధితునికి తమ వంతు సాయంగా నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, రూ. ఆరు వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. మరింతమంది మానవతావాదులు ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. బాధితుడు వెంకట్రావుకు వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బర్మా శ్రీనివాసరావు, నక్కా లక్ష్మణ్, మురుగుడు మదన్ మోహన్, మద్దాల రమేష్, చెన్నం శెట్టి సతీష్, షేక్ ఖైరుల్లా, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్లకు గౌరవ వేతనం విడుదలపై హర్షం

### సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ ఆలపాటి చిత్రపటాలకు పాలాభిషేకం



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. సోమవారం బోస్ రోడ్డులో స్వరాజ్ థియేటర్ సెంటర్లోని కూడలి వద్ద నిర్వహించిన కార్యక్రమానుద్దేశించి మల్లవరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేల మంది పాస్టర్లకు రూ. 50 కోట్లు నిధులను గౌరవ వేతనాలుగా విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఇంకను అర్హులైన దైవ సేవకులు చాలామంది గౌరవ వేతనం లేనివారు ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పెద్ద మనసుతో అర్హులైన పాస్టర్లు అర్జీ పెట్టుకునే విధంగా జీవో విడుదల చేయాలని హృదయపూర్వకంగా కోరుతున్నట్లు చెప్పారు. కారుమూరి జకరయ్య మాట్లాడుతూ రానున్న కాలంలో పాస్టర్లు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి హోసన్నా ప్రేయర్ మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సాల్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఫణిదపు దుర్గ, పాస్టర్ పల్లె సామ్యేలు, పాస్టర్ రెడ్డి బోయిన అబ్రహం, పాస్టర్ చిట్టిబాబు, పాస్టర్ డి పీటర్, పాస్టర్ ఇశ్రాయేలు, పాస్టర్ సంసోను, పాస్టర్ జానేషు, పాస్టర్ గంటా డేనియల్, తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**తెనాలి, మేజర్ న్యూస్** సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేటలోని దొడ్డపనేని ఇందిరా మునిసిపల్ బాలికోన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న 151 మంది విద్యార్థినీలకు మండల విద్యాశాఖ అధికారి మేకల లక్ష్మీనారాయణ సాయి మంగ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ లు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్య వినయాన్ని సమాజంలో గౌరవాన్ని ఇస్తుందని విద్యార్థులు కృషి పట్టుదలతో విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు టి.రాఘవయ్య, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రమేష్ కుమార్, సభ్యులు బి.సుధాకర్, సురేష్, రామకృష్ణారెడ్డి, ఓతుకోలు, మార్కండేయులు, అవధానుల సత్యదేవ్, సిహెచ్ వెంకట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఎరువులు అధిక ధరలకు వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి కే రమణకుమార్ పేర్కొన్నారు సోమవారం మండలంలోని వెనిగండ్ల,తక్కెలపాడు మరియు ఉప్పలపాడు గ్రామాలలోని ప్రైవేటు ఎరువుల దుకాణాలను స్థానిక వ్యవసాయ అధికారి కే రమణకుమార్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలలో యూరియా యొక్క నిల్వలు మరియు వాటి అమ్మకల మరియు ఇతర ఎరువుల లభ్యత గురించి తనిఖీ చేయునప్పుడు వెనిగండ్ల, గ్రామంలో రెండు దుకాణాలలో సరియైన అనుమతి పత్రాలు మరియు బిల్లులు లేకపోవటం వలన 4.35 మెట్రిట్టనుల ఎరువులను అమ్మకాలు నిలిపివేయడం జరిగినది . ఈ ఎరువులు యొక్క విలువ 1,40,000 ఉంటుందని తెలిపారు.

## రెవిన్యూ సమస్యల వేగవంత పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ ల నిర్వహణజిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా





**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో రెవిన్యూ సమస్యలు వేగవంతంగా పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ లను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పీజిఆర్ఎస్ లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొని అర్జీలను స్వీకరించారు. తెనాలి, గుంటూరు రెవిన్యూ డివిజన్ సంబంధించి తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, ఆర్డీవో శ్రీనివాసులు 18 మంది మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులు మండలానికి సంబంధించి పూర్తి రెవిన్యూ రికార్డులతో రెవిన్యూ క్లినిక్ లకు హాజరయ్యారు. రెవిన్యూ అంశాలకు సంబంధించి అడంగల్ లో విస్తీర్ణాల సవరణలు, మార్పులు, చేర్పులు, భూ స్వభావ మార్పులు, 22ఎ నుంచి తొలగింపులు, హద్దురాళ్ల ఏర్పాటు, మ్యూటేష న్లకు సంబంధించి మొత్తం 40 అర్జీలను ప్రజలు అందించారు. రెవెన్యూ సేవలకు సంబంధించిన అన్ని అర్జీలను దరఖాస్తుదారులతో రెవిన్యూ. ఇబ్బంది ఆన్లైన్లో వెంటనే నమోదు చేయించారు. సుమోటో కలెక్షన్స్, అడంగల్ విస్తీర్ణాల మార్పులు, చేర్పులకు సంబంధించి మండల స్థాయిలో ఫారం 8 నోటీసులు సిద్ధం చేసి అందించారు. సర్వే కి సంబంధించిన వాటికి నోటీసులు సిద్ధం చేసి సర్వే చేసే తేదీని దరఖాస్తుదారులకు అందించారు. 22 ఏ లిస్టులో తొలగింపు, భూ స్వభావం మార్పుకు సంబంధించిన అర్జీలను మండల స్థాయిలో పూర్తిగా వెరిఫికేషన్ చేసి రెవెన్యూ డివిజన్ స్థాయిలో వెరిఫికేషన్ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ప్రతిపాదనలు అందించేందుకు నిర్దేశిత కాల పరిమితిని దరఖాస్తుదారులకు తెలియజేశారు. గౌరవ కోర్టు పరిధిలో ఉన్నవి, సివిల్ వివాదాలకు సంబంధించినవి, పాలసీ నిర్ణయాలకు సంబంధించినవి వాస్తవ పరిస్థితులను అర్జీదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఎండార్స్మెంట్లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రెవిన్యూ క్లినిక్ లో అందించిన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సక్రమంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కార ప్రక్రియను రెవిన్యూ డివిజన్ అధికారులు తెనాలి సబ్ కలెక్టర్, గుంటూరు ఆర్డీవో నిరంతరం పర్యవేక్షిస్తూ తహసిల్దారులకు అవసరమైన సూచనలు అందించాలన్నారు.పి జి ఆర్ ఎస్ కు 348 అర్జీలు... సోమవారం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి..ఆర్.ఎస్) లో ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై 348 అర్జీలు అందించారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు ప్రజల నుంచి అర్జీల స్వీకరించారు. దరఖాస్తుదారులు సంతృప్తి పెంచేలా అర్జీలను నిర్దేశిత కాల పరిమితిలో సక్రమంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిపిఓ శేషశ్రీ, జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర బాబు, వ్యవసాయ శాఖ జెడిఎ పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, డ్వామా పిడి శంకర్, ఆర్టీఓ శ్రీహరి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, విభిన్న ప్రతిభావంతుల ఏడి దుర్గాబాయి జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేట లో ఐదవ రోజూ ఒంగోలు జాతి వృషభరాజముల ఎడ్ల బలప్రదర్శన

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభరాజముల ఎడ్ల బలప్ర దర్శన పోటీలు ఐదవ రోజు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో ఈ పోటీలను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, ఎమ్మెల్యే అరవిందబాబు, టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, ఉమ్మడి కూటమి నేతలు, కార్యకర్తలు కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో 12 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఒంగోలు గిత్తల బల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎడ్లు మనరాష్ట్రంలో మాత్రం వాటికి ఆదరణ తగ్గడం బాధాకరమని అన్నారు. ఒంగోలు జాతి పశు సంప దను, సంస్కృతిని కాపాడుకోవడం లో ఇటువంటి పోటీలు దోహదం చేస్తాయని చెప్పారు. ఎడ్ల బల ప్రదర్శన పోటీల వల్ల వాటి పెంపకంపై రైతులకూ ఆసక్తి పెరుగుతుంద న్నారు. ఒకప్పుడు పశువుల మేతకు ప్రతి గ్రామంలో పశ్చికబయళ్లు ఉండేవని, ప్రస్తుతం వ్యవసాయ రంగంలో పశు గ్రాసం కొరత నేపథ్యంలో ఒంగోలు జాతి పశుపోషణకు రైతులు దూరమవుతున్నారని అన్నారు. ఒంగోలు జాతి పశుసంపదను కాపాడుకో కుంటే భావితరాలు వాటి గురించి పుస్తకాల్లోనే చదువుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. మన దేశ సంస్కృతిలో భాగమైన, పశు సంపదను పెంచి పోషించుకోవడం కోసం ఏడు రోజుల పాటు ఈ పోటీల నిర్వహణ అభినందనీ యమన్నారు. ఈ పోటీల్లో దాదాపు 200 ఒంగోలు జాతి ఎడ్ల జాతలు పాల్గొన్నాయి. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఒంగోలు గిత్తల బల ప్రదర్శనను ప్రజలు ఉత్సాహంగా వీక్షించారు. జూనియర్ విభాగంలో 12 జతలు తలపడగా గెలిచిన ఎడ్లజతల యజమానులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వేములపల్లి నర్సయ్య, నాగసరపు సుబ్బరాయ గుప్తా, కపలవాయి విజయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.





## దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ ఉన్నతాధికారులతో యమ్ పి శ్రీ కృష్ణ దేవరాయలు

◆ దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గుంటూరులోని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కార్యాలయంలో రైల్వే ఉన్నతాధికారులతో భేటీ అయిన నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యురాలు కొంకా రాధ. ఈ సమావేశంలో డివిజనల్ రైల్వే మేనేజర్ సుధేశ్న, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ రమేష్, ఇతర రైల్వే అధికారులు పాల్గొన్నారు. పల్నాడు పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన రైల్వే అభివృద్ధి పనుల పురోగతిపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది.ముఖ్యంగా పిడుగురాళ్ల, వినుకొండ, సావల్యాపురం, సత్తెనపల్లి, పెదకూరపాడు వంటి స్టేషన్లలో కొనసాగుతున్న పెండింగ్లో ఉన్న మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ఎంపీ అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. పనుల్లో జరుగుతున్న ఆలస్యాలకు గల కారణాలను అడిగి తెలుసుకొని, ప్రయాణికుల సౌకర్యార్థం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు అన్ని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరిచే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పల్నాడు ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు రైల్వే శాఖ మధ్య సమన్వయం కొనసాగుతుందని ఈ సమావేశంలో స్పష్టం చేశారు.

## బేస్ బోల్ పోటీలకు యంఎయం పిజి కళాశాల విద్యార్థి ఎంపిక



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాల బేస్ బోల్ పోటీలకు స్థానిక యంఎ యం పిజి కళాశాలకు చెందిన విద్యార్థి బి.సాగర్ ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు తెలిపారు. వచ్చే నెల జనవరి 2,3,4,5,6 న యూనివర్సిటీలో జరిగే సావిత్రి బాయ్ పూలె యూనివర్సిటీ పోటీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టుకు బి సాగర్ ప్రాతినీధ్యం వహించ నున్నట్లు కళాశాల డైరెక్టర్ శ్రావ్య పృధ్వి రాజు తెలిపారు. అంతేకాకుండా నేటి యువత చదువుతో పాటుగా ఆటల్లోనూ ప్రతిభ కనపరచాలని తెలియజేశారు. ఫిజికల్ డైరెక్టర్ శంకర యాదవ్ ను కళాశాల యజ మాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

## గీతా మందిరం ఛైర్మన్‌గా వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్ మళ్లీ నియమితులయ్యారు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గీతా మందిరం ఛైర్మన్‌గా వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్ మళ్ళీ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య ప్రముఖుల నుంచి సోమవారం శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. గీతా మందిరం అభివృద్ధికి ఎక్కువ సమయం కేటాయించి దేవుని ఆశీస్సులు మరింతగా అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## నరసరావుపేట ఎరువుల గోడౌన్స్ పై తనిఖీలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం,సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో సాయి కృష్ణ ఫర్టిలైజర్స్ ఎరువులు షాపు నందు వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎరువుల గోడౌన్స్ సంబంధించి ఐదు స్టోరేజ్ పాయింట్స్ ఎరువులు తనిఖీ నిర్వహించి సరైన రికార్డులు లేకుండా వున్న ఎరువుల నిల్వలలో వ్యత్యాసం గుర్తించి న కారణంగా 150 టన్నుల ఎరువులు విలువ రు.40.7 లక్షలు విలువ కలిగినటు వంటి ఎరువలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. సదరు డీలరు పై ఈసి యాక్ట్1955 సెక్షన్ 6ఎ కింద జిల్లా కలెక్టర్ కోర్టులో కేసు నమోదు చేయ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీ కృష్ణ, వ్యవసాయ అదికారులు కె.వెంకటరావు, ఐ.శాంతి మరియు ఎ ఇ ఓ. కె.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## యన్ టి ఆర్ సామజిక పెన్షన్లు డిసెంబర్ 31న పంపిణీ జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న యన్ టి ఆర్ భరోసా ఫించన్లు డిశంబర్ 31 న పంపిణీ చేయడం జరుగుతున్న దని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 జనవరి 1 వ తేదీ (నూతన సంవత్సరం కారణంగా) 2026 జనవరి 1 న పంపిణి చేయ వలసిన పెన్షన్లు ను ఈ నెల 31 న బుధవారం ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30 న సచివాలయ సిబ్బంది బ్యాంకు ల నుండి నగదు డ్రా చేసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ నెల 31 నే వంద శాతం పెంచన్లు పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అనివార్య కారణం ల చేత 31న తీసుకోని వారికి 2 వ తేదీ న పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## బేస్ బాల్ పోటీలలో వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 27, 28 తేదీ లలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల బేస్ బాల్ పోటీలు చేబ్రోలు హనుమయ్య ఫార్మా సూటికల్ కళాశాల, చోడవరంలో జరిగాయి. ఈ పోటీల కు మొత్తం 9 జట్లు పాల్గొన్నాయని వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి ఎబిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ-రేపల్లె, సిఆర్ కాలేజీ-చిలకలూరిపేట, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నాగార్జున నగర్ టీం ల పై గెలుపొంది తృతీయ స్థానం సాదించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నా రని కళాశాల



ప్రిన్సి పాల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ తెలియజేశా రు.అలాగే జనవరి 2 నుండి జనవరి 6 వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బేస్ బాల్ పోటీలు మహారాష్ట్ర లోని పూణే యూని వర్సిటీ నందు జరిగే పోటీలలో మా వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థులు ఎల్.సతీష్ మరియు కె.నరేష్ నాయక్ లు పాల్గొంటారని, ఇది మా కాలేజీకి ఎంతో గర్వకారణమని, కళాశాలకు ఈ ఘనత తెచ్చిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ & కరెస్పాం డంట్ రాయల శ్రీనివాసరావు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల చైర్మన్ కాట్ల రామకోటేశ్వర రావు, కళాశాల డైరెక్టర్స్ ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణ కిషోర్, ఫిజికల్ డైరెక్టర్ డా. రాజా మెర్సిన్, అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందించారు.

## నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

**- వెస్ట్ డిఎస్పి అరవింద్**



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణపై దృష్టి సారించి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని గుంటూరు వెస్ట్ డిఎస్పి కే అరవింద్ సూచించారు. గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ ను సోమవారం డిఎస్పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసులు, పెండింగ్ కేసులు గురించి సీఐ గంగా వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

## బుచ్చి పాపన్నపాలెం గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ దిమ్మలకు పోస్టర్లు అంటించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోండి
- పల్నాడు జిల్లా కలెక్టర్ కి జిల్లా ఎస్పీకి వినతి పత్రాలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజక వర్గం రొంపిచర్ల మండలం బుచ్చిబాబు పాలెం గ్రామ సమస్యలపై, మరియు తెలుగుదేశం పార్టీకి చెందినవారు పట్టణంలో చేస్తున్న అరాచక చర్యలపై సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ని మరియు పల్నాడు జిల్లా ఎస్పీని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కలిసి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం అధికారంలో వచ్చి18 నెలలు గడిచినప్పటికీ రొంపిచర్ల మండలం బుచ్చి బాపన పాలెం గ్రామంలో కనీస మౌలిక వసతులు కూడా కల్పించకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని, గ్రామ పంచా యతీ సెక్రటరీ అందుబాటులో ఉండడని, పంచాయతీలో పదహారు లక్షల నిధులు ఉన్నప్పటికీ కనీసం పారిశుద్ధ కార్మికులకు సైతం జీతాలు ఇవ్వడం లేదని, వీధిలైట్లు కూడా తెప్పించడం లేదని, ఈ గ్రామ సమస్యలపై మరియు పంచాయతీ సెక్రెటరీ వ్యవహా ర శైలిపై గత పల్నాడు జిల్లా కలెక్టర్ కి సైతం వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దానిమీద అప్పట్లో కలెక్టర్ విచారణ జరిపించవలసిందిగా డిపిఓ కి ఆదేశాలు ఇచ్చారని, డిపిఓ ఒక విచారణ అధికారి ని నియమించి పంపించడం జరిగింది. ఎప్పుడు విచారణకు ఆ అధికారి వచ్చినా పంచాయతీ సెక్రెటరీ అందుబాటులో ఉండడని, కనీసం ఫోన్ కూడా ఎత్త డని, పంచాయతీలో రికార్డులన్నీ పోయాయని చెబుతున్నాడని, రికార్డులు పోయాయని పోలీస్ స్టేషన్లో కేసు కూడా పెట్టానని చెబుతున్నాడని, పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే బుచ్చి పాపన్నపాలెం రికార్డులకు సంబంధించి ఎటువంటి కేసు దాఖలు కాలేదని చెబుతున్నారని,ఇందులో ఏది నిజం, ఏది అబద్ధమో తెలియటం లేదని, పాత రికార్డులు పోయినందువల్ల సదరు పంచాయతీ సెక్రటరీ తనకు తానే కొత్త రికార్డులు తయారుచేసి వాటి మీద సర్పంచులు మరియు సభ్యులను సంతకా లు పెట్టమని అడుగుతున్నాడని, మేము సంత కాలు పెట్టమని సర్పంచ్ గారు చెప్పారని, అస లు ఆ రికార్డులు ఏమయ్యాయి అని ప్రశ్నించా రు. పంచాయ తీ సెక్రెటరీని అడిగితే దానికి సమాధానం చెప్పడనీ,పై అధికారు లు ఫోన్ చేస్తే కనీసం ఫోన్ కూడా ఎత్తడం లేదని, గ్రామంలో లైట్లు వేయడానికి, పారిశుద్ధ కార్యక్రమా లకు మేమే లక్ష రూపాయలు సొంత నిధులు ఖర్చు పెట్టుకున్నాం. గతంలో సర్పంచులు చేసిన పనులకు నాలుగున్నర లక్షల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి . పంచాయతీలో 16 లక్షల డబ్బులు ఉన్నా సెక్రెటరీ ఆ డబ్బులు తీసి బిల్లులు చెల్లించడం లేదని, గ్రామంలో కనీస మౌలిక వసతులకు సంబంధించిన పనులు కూడా చేపించడం లేదన్నారు. ఇతని వ్యవహార శైలిపై విచారణ చేయమని కలెక్టర్ ని కోరామని వెంటనే స్పందించిన కలెక్టర్ కృతిక శుక్లా డిపిఓ ని పిలిచి అడిగారు. పంచాయతీ సెక్రెటరీ వ్యవహార శైలిపై, గ్రామ పరిస్థితి పై కలెక్టర్ కి డిపిఓ వివరణ ఇచ్చారు. కలెక్టర్ చర్యలు తీసుకుంటామని సానుకూలంగా స్పందించడం జరిగిందని ఈ తెలియజేశారు. అదేవిధంగా పల్నాడు జిల్లా ఎస్పీ ని కూడా కలవడం జరిగిందని నరసరావుపేట పట్టణం లోని పల్నాడు రోడ్ లో రెడ్డి కాలేజీ వద్ద గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. హైకోర్టు ఆ విగ్రహం ఏర్పాటుకు అనుమతులు లేవని చెప్పినందువల్ల విగ్రహాన్ని ఆవిష్కరణ చేయలేకపోయాము. ఇప్పుడు ఆ విగ్రహానికి నాలుగు వైపులా ఉన్న దిమ్మెలకు తెలుగుదేశం పార్టీ ఆ పార్టీకి చెందిన ఫ్లెక్సీలు కట్టడం మరియు పోస్టర్లు అంటించడం చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని రెచ్చగొట్టే విధంగా కార్యక్రమాలు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని, మేము ఎక్కడా ఎప్పుడు ఎన్టీఆర్ విగ్రహాలకు మా పార్టీకి చెందిన ఫ్లెక్సీలు కట్టడం గాని పోస్టరులు అతికించడం కానీ చేయలేద న్నారు. ప్రస్తుత పార్టీ రెచ్చగొట్టే కార్యక్ర మాలు చేయడం వల్ల రాజకీయ వాతావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. తెలుగు దేశం పార్టీ ఇటువంటి రెచ్చగొట్టే కార్యక్రమాలు కొన్ని రోజులు మాత్రమే చేయగలరని, మా కార్యకర్తలు కూడా స్పందిస్తే మేము ఆపే పరిస్థితి ఉండదని ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులు పట్టణంలో ఏర్పడకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎస్పీ దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మా భూమిని బ్యాంక్ అధికారులు అక్రమంగా వేలం వేశారు

**ఏపీ ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు బుల్లా రాజారావు**



**మంగళగిరి మేజర్ న్యూస్ :** తన తల్లి బుల్లా సామ్రాజ్యం ను మంగళగిరిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ అధికారులు మోసగించి తమ భూమిని అక్రమంగా వేలం వేశారని ఏపీ ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు బుల్లా రాజారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. బుల్లా రాజారావు మాట్లాడుతూ...1969 లో తన తండ్రి బుల్లా బుచ్చయ్య మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద 55 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేశారని అన్నారు. 1970 జూన్ నెలలో తన తండ్రి మృతి చెందినట్లు పేర్కొన్నారు. 1969 లో తన తండ్రి బుచ్చయ్య స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళగిరి మెయిన్ బ్రాంచ్ నందు రూ. 34 వేల రుణం తీసుకున్నట్లు చెప్పారు. ఆయన మరణించే వరకూ ప్రతి నెలా వాయిదాల పద్ధతిలో అప్పు చెల్లిస్తూ, వచ్చారని అన్నారు. కొద్ది మొత్తం మాత్రమే బాకీ ఉన్నారని అన్నారు. ఈ కొద్ది మొత్తం సొమ్ముకు కనీస సమాచారం లేకుండా 1975 లో పాత బస్టాండ్ వద్ద తన తండ్రి కొనుగోలు చేసిన స్థలానికి వేలం వేశారని అన్నారు. వేలం వేయవద్దంటూ తన తల్లి బుల్లా సామ్రాజ్యం బ్యాంక్ అధికారులను అప్పట్లో సంప్రదించగా, భారత్ బోన్ మిల్లు స్థలాన్ని వేలం వేయకుండా నిలిపి వేస్తాం వేరే ఆస్తి డాక్యుమెంట్లు ఇవ్వాలంటూ ఆ డాక్యుమెంట్లు తీసుకున్నారని చెప్పారు. ఆ ప్రకారం డాక్యుమెంట్లు తీసుకొని అక్రమంగా వేలం నిర్వహించారని ఆరోపించారు. సొమ్ము చెల్లించని క్రమంలో కనీసం 5 నుంచి 6 ఏళ్లు దాటాక న్యాయ పరమైన చర్యలు తీసుకోవాలని కేవలం 10 నెలల వ్యవధిలోనే కట్టవలసిన కొద్ది మొత్తం సొమ్ముకు ఇలా వ్యవహరించడం దారుణమని వాపోయారు. ఇటీవల కాలంలో విజయవాడ కు చెందిన వెన్నెల సాంబశివరావు అనే వ్యక్తి వచ్చి పాత బస్టాండ్ వద్ద ఉన్న సదరు భూమిని రిజిస్టర్ చేయించుకున్నట్లు చెప్పాడని తెలిపారు. సదరు ఆస్తి తమదని దీనికి సంబంధించి జరిగిన నకిలీ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, రెవెన్యూ శాఖ మంత్రులను కలిసి విన్నవించినట్లు చెప్పారు. దీనిపై న్యాయ పరమైన పోరాటం చేస్తామని పేర్కొన్నారు. బుల్లా రాజీవ్ మాట్లాడుతూ, తమ తాతయ్య బుల్లా బుచ్చయ్య కు చెందిన ఆస్తిని మోర్టుగేజ్ బదిలీ చేసే క్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ప్రాపర్టీ ట్రాన్స్ఫర్ ఆక్ట్ నిబంధనలను పాటించలేదని తెలిపారు. తమ నాయనమ్మ బుల్లా సామ్రాజ్యం ను మాయ మాటలతో మోసగించి కట్టవలసిన స్వల్ప మొత్తం రుణానికి బదులుగా పెద్ద మొత్తంలో రుణాన్ని చూపి విలువైన ఆస్తిని వేలం వేశారని వాపోయారు. ఈ క్రమంలో నిడమర్రు రోడ్ లోని బోన్ మిల్లు స్థలం నకిలీ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బుల్లా సతీష్, బుల్లా వినయ్ కుమార్, బుల్లా సుబ్బారావు, బుల్లా పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఒక్కరూ అర్ధాకలితో వెళ్ళకూడదు, అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుంది - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహారం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం చుట్టగుంట దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని, అందుకు తగిన విధంగా ఆహారం అందించడానికి ఇండెంట్ చూసుకోవాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. ఆహారం తీసుకుంటున్న వారు కూడా ఆహార నాణ్యత, మౌలిక వసతులపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. క్యాంటీన్ కి వచ్చే వారి అభిప్రాయాలను అక్షయ పాత్ర సిబ్బంది రికార్డ్ చేయాలన్నారు.

# మాదక ద్రవ్యాలపై పోరాటానికి సంకల్పం లాలాపేట సిఐ శివప్రసాద్





**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:** మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు సంకల్పం అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు లాలాపేట సిఐ శివప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటూరు హిందూ కళాశాలలో లాలాపేట పోలీసు వారి అధ్వర్యంలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంకల్పం కార్యక్రమం ద్వారా కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే ప్రమాదాలు, దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇటీవలి కాలంలో కొంతమంది కళాశాల విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులవుతూ, వాటికి బానిసలై తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారన్నారు. అలాంటి విద్యార్థుల్లో మార్పు తీసుకురావడానికి మాదక ద్రవ్యాల వినియోగం వాటి వల్ల జరిగే అనర్థాలను వివరించి సరైన దిశలో నడిపించడమే కార్యక్రమం ప్రధాన సంకల్పం అన్నారు. సీఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఉత్తర్వుల మేరకు అన్ని కాలేజీల్లో విద్యార్థులతో కలిపి ఈగల్ టీమ్స్ నీ ఏర్పాటు చేసి పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సంకల్పం కార్యక్రమంలో అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు. విద్యార్థులు చేత డ్రగ్స్ లేని సమాజానికి దారి చూపుతామని ప్రమాణం చేయించారు. ఎస్ ఐ లు హసీమ్, వెంకట్రావు, పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు, యాజమాన్యం,సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులకు లక్ష రూపాయలు విరాళం
### అందజేసిన ఎం ఏ ఎం కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు



**నరసరావుపేట మేజర్ న్యూస్** :నరసరావుపేట పట్టణ ప్రముఖులు మేదరమెట్ల శేషగిరి రావు, ఎంఏఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ తరపున ఆడిటోరియం స్లాబ్ పూర్తయి పురోగ తిలో ఉన్న మన పల్నాడు విజ్ఞాన కేంద్రం నిర్మా ణ పనుల కొనసాగింపు కోసం సోమవారం లక్ష రూపాయలు విరాళం చెక్ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఛైర్మన్ గుంటూరు విజయ్ కుమార్ కి అందజే శారు. శేషగిరిరావు కి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు, తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం బాధ్యులు డి శివకుమారి,ఎస్ ఆంజనేయ నాయక్, షేక్ సిలార్,ఏ లక్ష్మీశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిట్కో లబ్ధిదారులను మోసం చేసిన జగన్: చీఫ్ విప్ జీవి





వినుకొండ మేనేజర్ న్యూస్అర్హులైన పేదలకు 5 లక్షల ఇల్లు ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం జీవిటిట్కో ఇల్లు సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చీఫ్ విప్ జీవి2.85 కోట్లతో సబ్ష్టేషన్ పనులు ప్రారంభంటిట్కో గృహాల లబ్ధిదారులను జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు విమర్శించారు. టిట్కో గృహాల వద్ద సబ్ష్టేషన్ నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ పేదలకు పక్కా గృహాలు కల్పించాలని లక్ష్యంతో 2016-19 నాడు సీఎం చంద్రబాబు నాయుడు టిట్కో గృహాలను తీసుకువచ్చి ఫేస్ వన్ ద్వారా గృహ నిర్మాణం చేసి అర్హులకు ఇవ్వటం జరిగిందని, ఫేస్ టూ లో 80 శాతం గృహ నిర్మాణ పనులు పూర్తి చేయటం అప్పటికే ఒక్క అవకాశం అని ప్రజలను మోసం చేసిన వైసిపి అధికారంలోకి వచ్చి ఐదేళ్లు టిట్కో గృహాలని పూర్తి చేయకుండా పేదలకు అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే టిట్కో ఇల్లు లబ్ధిదారులను ఆదుకునేందుకు శరవేగంగా పనులు పూర్తి చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన 5 లక్షల మంది పేదలకు ఇల్లు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. 18 ఏళ్ల కూటమి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మూడు లక్షల ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇళ్ల స్థలం లేని పేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వనుందన్నారు. దీనిలో భాగంగా వినుకొండ టిట్కో ఇళ్లకు కరెంటు సౌకర్యానికి 2.85 కోట్లు నిధులతో 33/11 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే త్రాగునీరు సరఫరాకు పైప్ లైన్, రోడ్లు, డ్రైనేజీ,హెల్త్ సెంటర్, అంగన్వాడ సెంటర్ తదితర మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వినుకొండ పట్టణంలోని పేదలకు నాడు మేము 4047 టిట్కో గృహాలు తీసుకువచ్చి పనులు ప్రారంభిస్తే ఐదేళ్ల వైసిపి పాలనలో బ్రహ్మనాయుడు 2 వేలకు పైగా గృహాలను రద్దుచేసి పేదలకు అన్యాయం చేశారని అన్నారు. ఐదేళ్లు అరాచక పాలన సాగించిన బ్రహ్మనాయుడు నేడు నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో గుర్తు చేసుకోవాలన్నారు. 1440 టిట్కో ఇల్లు పూర్తి చేయడం జరిగిందని త్వరలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిడిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, విద్యుత్ శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా నిలుద్దాం
### ఎమ్మెల్యే నసీర్ ను కలిసిన కుర్రా అప్పారావు
### ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** మిర్చి యార్డు ఛైర్మన్ గా నియమితులమైన కుర్రా అప్పారావు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ ఇస్ కమిటీ ఛైర్మన్ నసీఎ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయానికి వెళ్లిన మిర్చి యార్డ్ ఛైర్మన్ కుర్రా అప్పారావుకు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అత్యంత పెద్దదైన మిర్చి యార్డుకు ఎంతో ఘనత ఉందని చెప్పారు. మిర్చి యార్డు ప్రతిష్టను పెంచుతూ రైతులకు ప్రభుత్వ సేవలను దరికి చేర్చాలని సూచించారు. సీఎం నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని చెప్పారు. మిర్చి యార్డు ద్వారా రైతులకు సౌకర్యాలు కల్పించేందుకు అహర్నిశలు కృషి చేయాలన్నారు. మిర్చి యార్డు కమిటీ సభ్యులను, వ్యాపారులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. గుంటూరు మిర్చి యార్డు ద్వారా వందల మంది కార్మికులు జీవనాధారం కలిగి ఉంటారని, వారందరికీ తగిన సదుపాయాలు కల్పించడంలో అప్రమత్తతగా ఉండాలని చెప్పారు. రైతులకు అందే సేవల్లో ఎలాంటి జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. 24 గంటలు అందుబాటులో ఉంటామని, రైతులకు ఎలాంటి అవసరం వచ్చినా వెంటనే స్పందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# వీనూతన సంవత్సర వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరి
## మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నూతన సంవత్సర వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అనిమంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...రానున్న నూతన సంవత్సరం2026 వేడుకలను శాంతియుతంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలన్నారు.డిసెంబర్ 31 రాత్రి పోలీసుల ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా విచ్చలవిడిగా మద్యం సేవించి వాహనాలు నడపడం, బైక్ సైలెన్సర్లు తొలగించి రేసులు చేయడం, పోలీసు అనుమతి లేకుండా పార్టీలు, డీజేలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. అలాగే కార్యక్రమాల పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, అశ్లీలతను ప్రోత్సహించడం, వర్గాల మధ్య ద్వేషాన్ని రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు.డిసెంబర్ 31న నిర్వహించే ఏ చిన్న కార్యక్రమమైనా సరే గౌరవ డీఎస్పీ నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలని సూచించారు. అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేసినట్లయితే వాటిని సీజ్ చేసి, సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు.కాబట్టి ప్రజలందరూ పోలీసు నిబంధనలు పాటిస్తూ, చట్ట పరిధిలో ఉండి నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని సూచించారు.

## మాజీ కౌన్సిలర్ లెనిన్ బాబు మృతి



**మాచర్ల, మేజర్ న్యూస్** :మాచర్ల పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కొండూరు లెనిన్ బాబు సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన కుమార్తె నెల్లూరు వద్ద ఉద్యోగం చేస్తుండగా వదిలిపెట్టేందుకు సోమవారం ఇంటి నుండి కారులో బయలుదేరారు. నెల్లూరు సమీపంలోకి వెళ్లగానే అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు తెలుస్తుంది.లెనిన్ బాబు పట్టణంలోని ఆరవ వార్డుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండుసార్లు కౌన్సిలర్ గా పనిచేశారు.లెనిన్ బాబు మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుదూర ప్రాంతంలో ఉన్నప్పటికి ఫోన్లో కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి విషయం తెలుసుకుని తీవ్ర ఆవేదనకు గురయ్యారు.లెనిన్ బాబు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు తెలిపారు.లెనిన్ బాబు కౌన్సిలర్ పనిచేసినప్పుడు ఆరో వార్డు లో అనేక అభివృద్ధి పనులు చేయించారని, అంతేకాక పేద ప్రజల తరపున నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం లెనిన్ బాబు కృషి చేసే వారని గుర్తు చేశారు.లెనిన్ బాబు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు కేశవరెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.రేపు జరిగే అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు తెలుస్తుంది.లెనిన్ బాబు మరణ వార్త తెలుసుకున్న స్నేహితులు, శ్రేయోభిలాషులు, పిడబ్ల్యుడి కాలనీవాసులు వారి బాధను వ్యక్తం చేస్తున్నారు.

## వృద్ధులకు చీరాల పంపిణీ

**గురజాల మేజర్ న్యూస్** గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణంలోని పేద వృద్ధులకు క్రిస్టమస్ నూతన సంవత్సరం పురస్కరించుకొని వృద్ధులకు చీరాల పంపిణీ కార్యక్రమాన్ని పట్టణ ఉపాధ్యక్షుడు జినగా దావీదు పేద వృద్ధులకు పంచడం జరిగింది. ఈ మేరకు జనగా దావీదు మాట్లాడుతూ క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పేద వృద్ధులకు చీరల పంపిణీ కార్యక్రమం జరిపించడం గురజాలలోని జిఐసికాలనీ నందు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.



## దరువూరిని సన్మానించిన ఫోటోగ్రాఫర్ల సంఘం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించబడిన దరువూరి నాగేశ్వరావు ను నియోజకవర్గ ఫోటోగ్రఫీ సభ్యులు మర్యాదపూర్వంగా కలిశారు. సోమవారం ఆ నివాసమును కలిసి శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. దరువూరిని కలిసిన వారిలో ఫోటోగ్రాఫర్ల సంఘం గౌరవ అధ్యక్షులు బిట్రా వేదాద్రి, జవంగుల శ్రీనివాసరావు, అధ్యక్షులు : చింతక్రింది సాంబశివరావు, సెక్రటరీ కానాల సీతయ్య, ట్రెజరీ: బిట్టా నారాయణ, సభ్యులు: హుస్సేన్ రావు,శ్రీనివాసరావు, స్టాలిన్ ,మణికంత, పాపారావు పాల్గొన్నారు.

## ఎస్ టి యు డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంఈఓ నరసింహారావు




**రాజుపాలెం మేజర్ న్యూస్:** సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎస్ టి యు రాజుపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం రాజుపాలెం నందు మండల విద్యాశాఖ అధికారి 1 ఎ.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి 2 కె. వి.ఎల్.నరసింహారావు చేతుల మీదగా ఎస్టియు డైరీ, వాల్ క్యాలెండర్, స్టిక్కర్ మరియు పాకెట్ క్యాలెండర్లను ఆవిష్కరించడం అయినది ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల శాఖ అధ్యక్షులు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి రత్తయ్య, ఆర్థిక కార్యదర్శి సంపత్ కుమార్, గౌరవ అధ్యక్షులు నూహానుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు మీరాసా, మహిళా అధ్యక్షురాలు సుశీల, ఉపాధ్యక్షులు రవికుమార్, షాహిద్ బాబా, వెంకటరెడ్డి, కార్యదర్శులు బాబు, సురేష్ కుమార్, శివ, నాగరాజు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులుగా షేక్ జాన్ సైద



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడును కలిసి కృతజ్ఞతలుపల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా షేక్ జాని సైద అమరావతి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రికి షేక్ జాని సైద హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు,ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా షేక్ జానీ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు.సీఎం చంద్రబాబు నాయుడు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా సమన్వయంతో పనిచేసి పల్నాడు జిల్లాలో టీడీపీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# బహుళ అంతస్తు భవనాలకు తగిన డ్రైనేజి సిస్టం ఉండాలి




నిబంధనలు మీరితే మార్టిగేజ్ మంజూరు చేయబోంనగరంలోని భవనాలను పరిశీలించిన కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు తగిన డ్రైనేజి సిస్టం ఏర్పాటు చేసుకొని, నిబందనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని, లేకుంటే మార్టిగేజ్ మంజూరు చేయబోమని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ కృష్ణబాబు నగర్, వికాస్ నగర్, జెకెసి నగర్ ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను, ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబందనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. భవనాలు నిర్మాణ దశలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబందనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. భవనం నుండి మేజర్ డ్రైన్ వరకు డ్రైనేజి కనెక్షన్ వారే ఇచ్చుకోవాలని, లేని వాటికి మార్టిగేజ్ మంజూరు చేయడం నిలిపి వేస్తామని తెలిపారు. ప్రదానంగా సెట్ బ్యాక్ పోర్షన్ లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్ లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్ మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్ ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. అనంతరం జనవరి 3 నుండి గుంటూరు నగరంలోని నల్లపాడు రోడ్ లో జరగనున్న సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిషియన్స్ సొసైటీ (సరాస్) మేళా జరిగే ప్రాంతంలో పారిశుధ్య, మెరక పనులను పరిశీలించి పనుల వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో ఎస్ఈ(ఇంచార్జ్) సుందర్రామిరెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐ.ఎం.ఎ బ్రాంచ్ ఉత్తమ అధ్యక్షుడు గా జాతీయ అవార్డు అందుకున్న డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ) జాతీయ స్థాయిలో ఇచ్చే బ్రాంచ్ ఉత్తమ అధ్యక్షుడు అవార్డు 20242025 సంవత్సరానికి ఐ.ఎం.ఏ, పిడుగురాళ్ల బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్ కు లభించింది. ఈ అవార్డును గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్, షేలా, క్లబ్ 07,లోని ఫోరమ్ కన్వెన్షన్ నందు ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించిన ఐ.ఎం.ఎ జాతీయ సదస్సులో ప్రదానం చేశారు. గుజరాత్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శంకర్ చౌదరి, రాజ్యసభ సభ్యులు మాయాన్కభాల్ నాయర్, ఐ.ఎం.ఎ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దిలీప్ బన్సాలి, జాతీయ కార్యదర్శి సర్బరి దత్, జాతియ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ అనిల్ నాయక్ తదితరుల సమక్షంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్(×జజ) చైర్మన్ జై షా చేతుల మీదుగా డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్ ఈ అవార్డును అందుకున్నారు. 20242025 సంవత్సరంలో పిడుగురాళ్ల బ్రాంచ్ అధ్యక్షునిగా 31.5% మెంబెర్స్ వృద్ధి, కన్స్టిట్యూషన్ జాతీయ ఐఎంఏ తో ఆమోదం చేయించుకోవడం, బ్రాంచ్ రిజిస్ట్రేషన్ చేయించడం, బ్యాంకు అకౌంట్, పాన్ కార్డు సాధించడం ద్వారా బ్రాంచి ని అడ్మినిస్ట్రేటివ్ గా భాలోపేతం చేయడం జరిగింది. మెంబెర్స్ వారి కుటుంబ సభ్యుల వెల్ఫేర్ కోసం చేసిన వివ కార్యక్రమాలు, వైద్యులను ఏకం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు, వైద్యుల, సమస్యలపై నిరంతరం పోరాడినందుకు, వైద్యులకు నిరంతర వైద్య విద్య కార్యక్రమాలు,నిర్వాహిచడం ద్వారా వారి నైపుణ్యాలు పెంపండడానికి కృషి చేసినందుకు తద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి కృషి చేసినందుకు ఈ అవార్డు లభించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖకు చెందిన ఐఎంఏ జాతియ పూర్వ అధ్యక్షులు డాక్టర్ జి సమరం, ఐ ఎం ఏ జాతీయ సిజిపి డీన్ డాక్టర్ వి ఎస్ ప్రసాద్, రాష్ట్రపూర్వ అధ్యక్షులు, డాక్టర్ ఎన్. కిషోర్,డాక్టర్ సి. హెచ్. శ్రీనివాసరాజు, డాక్టర్ జి నంద కిషోర్, ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ బాలరాజు, ఎ పీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి శ్రీహరిరావు, మాజీ కార్యదర్శి డాక్టర్ పి ఫణీధర్ రావు, ఐ ఎం ఎ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ టి సేవకుమార్, ఐ ఎం ఎ వైజాగ్ కార్యదర్శి డాక్టర్ ఎం వి మురళీమోహన్, డాక్టర్ వి మహేష్, లతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల వైద్యులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఏకాది సిల్వర్ జ్యువెలరీ షోరూం ప్రారంభోత్సవం





ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సినీనటి నిధి అగర్వాల్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**నరసరావుపేటలో సోమవారం సిని హీరోయిన్ నిధి అగర్వాల్ సందడి చేశారు. పట్టణంలోని స్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఏకాది సిల్వర్ జ్యువెలరీ షాపు ప్రారంభోత్సవానికి ముఖ్య అత్తిధులుగా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, నిధి అగర్వాల్ పాల్గొన్నారు. అనంతరం ఏ కాదు సిల్వర్ జూలర్స్ షాప్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావు పేటలో ఏకాది జువెలరీ షాపు ఆరవ బ్రాంచ్ గా ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. ఇలాంటి జ్యువలరీ షోరూం నందు మధ్యతర గతి ప్రజలకు ఉపయోగకరమని నేడు పెరిగిన బంగారం వెండి ధరలను పోల్చుకుంటే బంగారం రేటు అధికంగా పెరగడంతో మధ్యతరగతి ప్రజలు కొనలేకపోతు న్నారని కావున మధ్యతర గతి ప్రజలకు ఈ షోరూం నందు మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే ఇక్కడ వెండిపై బంగారం తో పూత పోసిన వస్తువులు లభిస్తుందని తెలియజేశారు. నరసరావుపే టలో ఇద్దరు కుబేరులు కపల వాయి విజయ్ కుమార్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఉన్నారని తెలియజేశారు. సినీనటి అగర్వాల్ మాట్లాడు తూ నరసరావుపేటకు రావడం సంతోషం గా ఉందని పేర్కొన్నారు. హీరో ప్రభాస్తో కలిసి నటించిన తన నూతన చిత్రం సంక్రాంతికి విడుదల కానున్నదని తెలిపారు. ప్రేక్షకులు సినిమాను ఆదరించాలని కోరారు. అలాగే పల్నాడు ప్రజలకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫోర్లు, సిక్సర్ లతో దద్దరిల్లుతున్న నారా లోకేష్ క్రీడా ప్రాంగణం

## 9 వ రోజు కొనసాగిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ -4 పోటీలు 9 వ రోజు కొనసాగాయి ఈ పోటీల్లో క్రీడాకారులు తమ సత్తా చాటుతున్నారు,ఫోర్లు, సిక్సర్ లు, సూపర్ ఓవర్ లతో ప్రాంగణం సందడిగా మారింది. 9వ రోజు బాషా 786 వర్సెస్ ఏఆర్కే బుల్స్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్ లో ఏఆర్కే జట్టు విజయం సాధించింది. నవులూరు నవాబ్స్ వర్సెస్ హెలిపాడ్ సీసీ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్ లో హెలిపాడ్ సీసీ జట్టు గెలుపొందింది. మురళీ లెవెన్ పార్క్ రోడ్ వర్సెస్ సీ కే పెద్ది లెవెన్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్ లో మురళీ లెవెన్ పార్క్ రోడ్, ఎలైట్ లెవెన్స్ వర్సెస్ శివ పార్వతి టీమ్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్ లో శివ పార్వతి జట్టు,టెక్ 7 వర్సెస్ లెవెన్స్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్ లో లెవెన్స్ జట్టులు విజయం సాధించాయి. ప్రతి మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో 3 వేల రూపాయల నగదు బహుమతిని కూటమి నాయకులు అందజేశారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుంది ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీపర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందజేస్తున్నారు.







# మంగళగిరి బాప్టిస్ట్‌పేట సంఘ సమాదుల తోటలో చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించిన నాయకులు

- సమాదుల తోటలో సొంత నిధులతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేయించిన మంత్రి నారా లోకేష్
- మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన దళిత సోదరులు, సంఘ పెద్దలు





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో మంగళగిరి పట్టణంలోని బాప్టిస్ట్‌పేట సంఘ సమాదుల తోటలో మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో చేయించిన వివిధ రకాల అభివృద్ధి పనులను టీడీపీ నాయకులు సోమవారం ప్రారంభించారు. సంఘ సమాదుల తోటలో విశ్రాంతి గది, స్మశానం లోపల వరకు సీసీ రోడ్డు, నీటి సదుపాయం, సేద తీరడానికి సిమెంట్ బల్లలు, లైటింగ్, గోడలకు రంగులు, మరుగుదొడ్లు నిర్మించారు. బాప్టిస్ట్‌పేట సంఘ సమాదులతోటను అభివృద్ధి చేయించినందుకు దళిత సోదరులు, సంఘ పెద్దలు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య మాట్లాడుతూ బాప్టిస్ట్‌పేట వాసుల అవసరాలను గుర్తించి సమాదుల తోటలోకి వెళ్లేందుకు రోడ్డు, అంత్యక్రియలు అనంతరం అవసరమైన ఏర్పాట్లను మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో చేయించటం జరిగిందన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యల పరిష్కారంకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్మశానవాటికలు అభివృద్ధికి నోచకోకపోవడంతో మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో స్మశాన వాటికల పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పాస్టర్ కొడాలి విజయ్, బాప్టిస్ట్‌పేట సంఘ కాపరి ఇల్లూరి జోసెఫ్, సంఘ పెద్దలు కలకోటి బోయేజ్, నందిగం వసంతరావు, కలకోటి దేశయ్య, కంతేటి జేమ్స్, ప్రాతూరి ప్రేమ్ కుమార్, పాలుమట్ల ప్రేమ్ కుమార్, పాస్టర్ రవికుమార్, కలకోటి సుబ్బారావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రగుంట్ల భాగ్యరారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు, కోదమల సురేష్(సైమన్), వేమూరి మైనర్ బాబు, ఎద్దూరి కోటేశ్వరరావు, బుల్లా కోటి, చిలకా ప్రభుదాసు, మద్దిరాల రమేష్, 15 వార్డు పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాతంగి రవికిరణ్, బుల్లా పిచ్చయ్య, రవూరి విజయనందం, కలకోటి రాజ్ కుమార్, బుల్లా రాము, కలకోటి శామ్యూల్, వద్దేశ్వరం రమేష్, కట్టెపోగు దాసు, నూతకి జోసఫ్, కట్టెపోగు సీమోను, కోదమల రమేష్ బాబు, పల్లె ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భావన కళాశాల నిర్వాహకుని పై కత్తితో దాడి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సోదరి మృతికి తగిన కారణం చూపలేదనే కారణం తో ఓవ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన సంఘట న సోమవారం పట్టణంలోని ఎస్ ఎస్ ఎన్ కళాశాల ఆవరణలో చోటుచేసు కుంది. మొదటి పట్టణ పోలీ సులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నిందితుడు బొల్లాపల్లి మండలం వెల్లటూ రు చెందిన జెట్టి ఏడుకొండలు 2024 సంవత్సరంలో బాధితుని కళాశాలలో చదువుతున్నతన సోదరి మృతికి సరైన కారణాలు చెప్పలేదని ఈ నేపథ్యంలో తన తండ్రి కూడా బల వన్ మరణానికి పాల్పడ్డా డని ఈ నేపథ్యంలో సోదరి మరణానికి సరైన కారణం చెప్పలేదని అంశాన్ని దృష్టిలో ఉంచు కొని సోమ వారం ఉదయం ఎస్ ఎస్ ఎన్ కళాశాల ఆవరణలో మార్నింగ్ వాక్ చేస్తున్న కళాశాల నిర్వాహకునిపై హత్య యత్నానికి పాల్పడ్డారు. పక్కనే ఉన్న సదరు కళాశాల నిర్వాహకుని మిత్రులు అడ్డుకొని నిందితు డని ఒకటవ పట్టణ పోలీసులకు అప్పగించారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటవ పట్టణ పోలీసు లు తెలిపారు. బాధితుని పరిస్థితి బాగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన రేవేంద్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని రేవేంద్రపాడు.గ్రామంలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఒకేషనల్ ఎగ్జిబిషన్ ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ విభాగంలో నవంబర్ నెలలో జరిగిన ఎగ్జిబిషన్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంను. రాష్ట్ర స్థాయిలో విజయవాడలో జరిగిన ఎగ్జిబిషన్లో పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానం పొందినట్లుగా పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.రెసిడెన్షియల్ హౌస్ వైరింగ్ కనెక్షన్ విత్ రిమోట్ కంట్రోల్ ఆపరేటింగ్ స్విచేస్ టాపిక్ తో పాల్గొన్నారు. ఒకేషనల్ టీచర్ గా రూన్నీ వ్యవహరించారు ఎగ్జిబిషన్లో పాఠశాల విద్యార్థులు చంద్ర కిరణ్, దుర్గా భవిత ఆజ్మ బాల హన్సిక మనోజ్ విద్యార్థులు పాల్గొన్నార నీ తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివి కృష్ణారావు, వోకేషనల్ ఉపాధ్యాయులు కళ్యాణి జనార్దన్ రావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు. విద్యార్థులు అభినందనలు తెలిపారు. స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు బహుమతులతో పాటు ప్రశంసా పత్రం పదివేల రూపాయలు. క్యాష్ ప్రైజ్ ను అందజేశారు.

# మాచవరం ఎస్సై పవన్ కుమార్ ను సన్మానించిన బిజెపి నాయకులు



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.పవన్ కుమార్ ను సోమవారం మండల బిజెపి అధ్యక్షులు పెరుగు రామయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎవరిని ఉపేక్షించవద్దని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు ఎస్ఐని కోరారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వేమవరం షేక్ సైదా మాచవరం బిజెపి సీనియర్ నాయకులు మన్నెం పల్లి నరసింహారావు అందే నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజల ప్రారంభం

**– పూజారి రామా నాయక్**



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ పూజారి హంస వత్ రామా నాయక్ సోమవారం తెలిపారు. స్వామివారికి ఉదయం పూట ప్రత్యేక అభిషేకాల అనంతరం సుందరంగా ప్రత్యేక పూలతో అలంకరించి భక్తులు వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకునేందుకు ఏర్పాటు చేశారు. అలాగే మాచవరంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ద్వార దర్శనం ఉంటుందని ఆలయ పూజలు తెలిపారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## విద్యుత్తు లోడు క్రమబద్ధీకరణను సద్వినియోగం చేసుకోండి : విద్యుత్ ఏఈరామకృష్ణ



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** విద్యుత్తు వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్తు నియంత్రణ మండలి ఇస్తున్న 50 శాతం రాయితీ గడువు డిసెంబర్ 31 లోగా రుసుము చెల్లించి ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలనిపెదకూరపాడు మండల విద్యుత్ శాఖ అధికారి రామకృష్ణ అన్నారు.కొత్తగా కనెక్షన్ తీసుకునేటప్పుడు ఇంట్లోని ఉపకరణాల లోడ్ లెక్కించి సెక్యూరిటీ డిపాజిట్ కింద 1 కిలోవాట్ లోడ్ కనెక్షన్ తీసుకుంటే సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, డెవలప్మెంట్ ఛార్జీ రూ.2 వేలు, దరఖాస్తుకు రూ.200, మొత్తం రూ.2,400 చెల్లించాల్సి ఉంటుందని అదే 2 కిలోవాట్ల లోడ్కు రూ.4,600 కట్టాలి. చాలా మంది కనెక్షన్ తీసుకున్నాక ఏసీలు, హీటర్లు బిగించుకోవటంవల్ల ఫలితంగా లోడ్ రెట్టింపు అవుతుందన్నారు.ఆ ప్రభావం ట్రాన్స్ఫార్మర్పై పడి ఫ్యూజులు పోతుంటాయి కాబట్టి అక్కడ మరో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది కాబట్టి అందుకు అదనపు లోడ్ రుసుం వసూలు చేస్తారు.విద్యుత్తు అధికారులు తనిఖీ చేసినప్పుడు ఎక్కువ లోడ్ వాడుతున్నట్టు గుర్తిస్తే జరిమానాతో పాటు అదనంగా వాడుకునే ప్రతి కిలోవాటు రూ.2,400 చొప్పున చెల్లించమంటారు. ఇప్పుడు 50 శాతం రాయితీ ఇస్తున్నారు. డెవలప్మెంట్ ఛార్జీ కిలోవాట్కు రూ.1000 కడితే సరిపోతుందని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

## ఈనెల 31న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**కారంపూడి మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఈనెల 31వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2026 జనవరి1వ తేదీన పంపిణీ చేయవలసిన పెన్షన్లను నూతన సంవత్సరం కారణంగా ఈనెల 31వ తేదీనే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఇంటి వద్ద ఉండి సిబ్బందికి సహకరించాలని కోరారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్గా లింగా బ్రహ్మయ్య ప్రమాణ స్వీకారం



**రెంటచింతల/దుర్గి మేజర్ న్యూస్ :**దుర్గి, రెంటచింతల, కారంపూడి మండలాలకు సంబంధించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్గా లింగా బ్రహ్మయ్య సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారం అనంతరం లింగా బ్రహ్మయ్య మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మార్కెట్ యార్డ్ పరిధిలోని రైతులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, పంటలకు న్యాయమైన ధరలు అందేలా చర్యలు చేపట్టడం, మార్కెట్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు అనుకూల విధానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ, మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని లింగా బ్రహ్మయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, రెంటచింతల నాయకులు, కూటమి సభ్యులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమర్థవంతమైన పోలీసింగ్ తోనే నేరాల నియంత్రణం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** జిల్లాలో సమర్థవంతమైన పోలీసింగ్ వ్యవస్థతో నేరాల నియంత్రణ సాధ్యమైనట్లు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నేర విశ్లేషణ వార్షిక నివేదికపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేసులకు సంబంధించి వివరాలు వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ...గుంటూరు జిల్లా పోలీస్ సమర్థవంతమైన చర్యలతో 2025లో నేరాలు 13% తగ్గింపు.రోడ్డు ప్రమాద మరణాలు 25% తగ్గింపు.గంజాయి, డ్రగ్స్పై ఉక్కుపాదం 91 ఎన్ డి పి కే సులు నమోదు, 221 కిలోలకుపైగా గంజాయి స్వాధీనం. సైబర్ నేరాలపై వేగవంతమైన చర్యలు రూ.1.47 కోట్లకు పైగా మోసపోయిన డబ్బులు బాధితులకు రికవరీ.కోర్టు శిక్షల్లో చరిత్రాత్మక పురోగతి 2025లో 3,997 కేసుల్లో శిక్షలు, లోక్ అదాలత్ ద్వారా 7,634 కేసుల పరిష్కారం. “సంకల్పం“ కార్యక్రమం ద్వారా గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. 2024లో 1,054 కేసులు నమోదు కాగా, 2025లో 1,090 కేసులు నమోదయ్యాయి. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను అదుపులోకి తీసుకొని, రూ.11.88 కోట్ల విలువైన ఆస్తి రికవరీ చేయడమే కాకుండా, గత సంవత్సరాల కేసులకు సంబంధించిన 176 కేసుల్లో బాధితులకు ఆస్తి తిరిగి అందజేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ ఫుటేజ్, డిజిటల్ ఆధారాల సహాయంతో బంగారు దోపిడీ, వరుస చోరీలు, హత్యలు, వృద్ధ మహిళల హత్యలు, ట్రాన్స్జెండర్ హత్య, ఆన్లైన్ బెట్టింగ్, సైబర్ మోసాలు వంటి అత్యంత క్లిష్టమైన కేసులను సమర్థవంతంగా చేధించి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపడం జరిగింది.అత్యాచారం కేసులకు సంబంధించి... 2025 సంవత్సరంలో 76 అత్యాచారం కేసులు నమోదు కాగా, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 6% తగ్గుదల. ఈ కేసుల్లో ఎక్కువ శాతం ప్రేమ వ్యవహారాలకు సంబంధించిన టెక్నికల్ రేప్ కేసులుగా గుర్తించబడినవి. 2025లో రోడ్డు ప్రమాద మరణాలు 322గా నమోదై, 2024లోని 429 కేసులతో పోలిస్తే 25% తగ్గుదల సాధ్యమైంది. నాన్ ఫాటరల్ ప్రమాదాలు కూడా 7% తగ్గాయి, ఇది ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ మరియు అవగాహన కార్యక్రమాల ఫలితం.సైబర్ నేరాలకు సంబంధించి... 2025లో 102 సైబర్ కేసులు నమోదు కాగా, 2024తో పోలిస్తే 10% తగ్గాయి. బాధితుల నుండి పోయిన రూ.1.47 కోట్లకు పైగా నగదును త్వరితగతిన రివర్ట్ చేయించి బాధితులకు అందజేయడం జరిగింది. శిక్షలు పడిన కేసులకు సంబంధించి... 2025లో 9,214 కేసుల విచారణ పూర్తి కాగా, వాటిలో 3,997 కేసుల్లో శిక్షలు పడినవి. గత సంవత్సరంతో పోలిస్తే ఇది గణనీయమైన పురోగతి. గంజాయి కేసుల్లో కూడా శిక్షలు ఖరారయ్యాయి. లోక్ అదాలత్ కేసులు కు సంబంధించి...2025లో 7,634 కేసులు డిస్పోజల్ చేయబడినవి. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 40% కంటే ఎక్కువ. రాష్ట్ర స్థాయిలో అత్యధిక లోక్ అదాలత్ డిస్పోజల్ సాధించిన జిల్లాగా గుంటూరు జిల్లా నిలిచింది. ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, జు-చలాన్ కేసుల్లో కఠిన చర్యలు తీసుకొని భారీ మొత్తంలో మత్తు పదార్థాలు, వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై రూ.3.47 కోట్ల చలానా వసూలు చేయబడింది. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న 11 మంది రౌడీలను పిడి యాక్ట కింద, గంజాయి వ్యాపారంలో వృత్తిగా ఉన్న 13 మందిని పి ఐ టి, ఎండీ పీ ఎస్ యాక్ట్ కింద నిర్బంధించేందుకు చర్యలు తీసుకున్నారు.డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ద్వారా జూదం, వేశ్యాగృహాలు, గంజాయి, అక్రమ రవాణా తదితర నేరాలపై 65 కేసులు నమోదు చేసి, 307 మందిని అరెస్ట్ చేసి, రూ.46.21 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. జిల్లాలో ఉన్న 1,458 రౌడీ షీటర్లలో, చురుకుగా ఉన్న 955 మందిపై నిరంతర నిఘా, మిగిలిన వారిని కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరంలో జీవిత ఖైదు, 20 సంవత్సరాలు, 10 సంవత్సరాలు, 7 సంవత్సరాల శిక్షలతో పాటు గంజాయి కేసుల్లో 5 శిక్షలు ఖరారయ్యాయి. ఈ సంవత్సరంలో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని, రాబోయే సంవత్సరంలో కూడా సమర్థవంతమైన పోలీసింగ్ తో ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందించడానికి మా గుంటూరు జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కృషి చేస్తారని ఎస్పీ తెలిపారు. సమాజములో ఉన్న సమస్యలను, లోపాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటిని పరిష్కరించడంలో, అదే విధంగా అధికారులు చేపట్టిన పనులను, ప్రజోపకార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో కూడా మీడియా వారి పాత్ర ఎంతో కీలకమైనది.ఈ సంవత్సరంలో గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరపున చేపట్టిన చర్యలను, మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు, పోలీస్ వారికి సహకరించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాను. మీ సహకారం రాబోయే రోజుల్లో మాకు ఉంటుందని కోరుకుంటున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు జీ వీ రమణమూర్తి(అడ్మిన్), ఏ. హనుమంతు(ఏ ర్), ఎస్బి డీఎస్పీ గొట్టిపాటి. శ్రీనివాసులు, ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్, డి సి ఆర్ బీ సీఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ ఐ సురేష్, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా కలెక్టరేట్లో రెవిన్యూ క్లినిక్లను ప్రారంభించిన- కలెక్టర్ కృతికా శుక్ల





భూసంబంధ సమస్యలు రెవిన్యూ క్లినిక్ ద్వారా పరిష్కారం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేం దుకు రెవెన్యూ క్లినిక్లు ఎంతగానో ఉపయోగపడ తాయని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ రెవిన్యూ క్లినిక్ ను ప్రారంభిం చి, పనితీరు ప్రక్రియను పరిశీలించారు. కలెక్టరేట్లో 5 కౌంటర్లు ఏర్పాటు చేశారు. అందులో దరఖాస్తుల పరిశీలన, సలహా సూచనల విభాగము, 22-ఏ సమస్య లు, భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓ ఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, సుమోటో అడంగల్ కరెక్షన్ సంబంధిత సమస్యలు, రీ సర్వే, విస్తీర్ణం తేడా, జాయింట్ ల్యాండ్ పార్సల్ మ్యాప్ (ఎల్పిఎం) సంబంధిత సమస్యలు, ఇతర రెవెన్యూ సమస్యల విభాగాలున్నాయి. జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఈనెల 18 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్సో రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు విషయమై ప్రస్తావించి ప్రజలకు ఉపయోగ పడే ఇటువంటి మంచి విధానాలను అన్ని జిల్లాల్లో చేపట్టాలని ఆదేశించారన్నారు. ఇందులో భాగంగానే జిల్లాల్లో రెవెన్యూ క్లినిక్ ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎక్కువగా భూసంబంధ సమస్యలు ఉంటున్నాయని వాటన్నిటికీ రెవిన్యూ క్లినిక్ ద్వారా చక్కటి పరిష్కారం అందుతాయన్నారు. ప్రజలందరూ రెవిన్యూ క్లినిక్లను సద్వినియోగం చేసు కొని వారి భూ సంబంధ సమస్యలను పరిష్కరించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ,ఆర్డీఓ లు పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గి మండలానికి నూతన తాసిల్దార్గా డి.వి.బి వర కుమార్ బాధ్యతలు

**దుర్గి మేజర్ న్యూస్:** దుర్గి మండలానికి నూతన తాసిల్దార్గా డి.వి.బి వర కుమార్. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయన సోమవారం అధికారికంగా తాసిల్దార్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో, సిబ్బందితో కలిసి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం వర కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలు, పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు న్యాయం చేకూరేలా పనిచేస్తానని తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన పనులను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భూ సమస్యలు, ధ్రువీకరణ పత్రాల జారీ వంటి అంశాల్లో ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.నూతన తాసిల్దార్గా వర కుమార్ బాధ్యతలు



స్వీకరించడంపై కార్యాలయ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండల అభివృద్ధికి సమన్వయంతో పని చేయాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

## వికలాంగుల దగ్గరికి స్వయంగా వెళ్లి అర్జీలు తీసుకున్న జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** సోమవారం నిర్వహించిన సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజి ఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్య లతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవె న్యూ అధికారిఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజ ల నుంచి 121అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరిం చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచే యాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరిం చాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకా లంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధి లో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాల న్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# జనవరి 6 నుండి 18 వరకు విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ వేదికలుగా ఉండాలి

- నల్లపాడు రోడ్డులోని రెడ్డి కాలేజీ ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శన శాల
- జాతీయ స్థాయి సారస్ కార్యక్రమంపై అధికారుల సమీక్షలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) ప్రదర్శనను జనవరి 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు గుంటూరులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శన శాలల ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జాతీయ స్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంను తలపిస్తుందని చెప్పారు. ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్ లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనంలో గుంటూరు సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు తెలియజేసి జిల్లా విశిష్టతను చాటిచెప్పుటకు వేదికగా మలచాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణను గుంటూరు నగర పాలక సంస్థ పర్యవేక్షించాలని అన్నారు. చిన్నారుల క్రీడా వినోదానికి అవసరగు అమ్యూజి మెంట్ పార్క్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లను, రద్దీ రీత్యా తీసుకోవలసిన చర్యలు పోలీసు శాఖ తీసుకోవాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ ప్రక్రియ – ఫుడ్ కోర్టులు ఉంటాయని, ఆహార పదార్థాలు తయారీలో ఎటువంటి కలుషితం జరగరాదని, నాణ్యతలో ఎటువంటి లోపాలు ఉండరాదని, దీనిని జిల్లా పౌర సరఫరాల అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమెన్ ఫ్రెండ్లీ, ఎకో ఫ్రెండ్లీ...దేశం నలుమూలల నుండి స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నందున వారి సురక్షిత, భద్రత మన బాధ్యత అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను గుంటూరు గౌరవం, అభిమానం వారు చూరగోనలని పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే పర్యావరణ హిత సామాగ్రిని వినియోగిస్తూ ప్లాస్టిక్ నిషేధిత జోన్ గా, స్వచ్ఛతకు శ్రీకారం చుట్టే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమావేశంలో గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, సెర్ప్ డిప్యూటీ సి.ఇ.ఓ ఎ.కళ్యాణ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి, పర్యాటక శాఖ అధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.